


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 03 ఆగస్టు 2025 పేజీలు 05




వైద్య,విద్య రంగాల బలోపేతానికి

# ప్రభుత్వం చర్యలు

రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ అనుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని మందమర్రి మండలం, రామకృష్ణాపూర్లోని జాకతీయ కాలనీలో ఆధునీకరించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య లతో కలిసి ప్రారంభించి విద్యార్థులకు బ్యాగులు, వుస్తకాలు అందించిన అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల తహశిల్దార్ సతీష్ కుమార్, క్యాతన్ పల్లి మున్సిపల్ కమీషనర్ రాజు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ. మనిషి జీవితంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రతి ఒక్కరు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని ఒక్కొక్క నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ను ఏర్పాటు చేయం జరిగిందని తెలిపారు.అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా

మిగితా. 2లో

---

# పెంబి బ్లాక్‌కు జాతీయస్థాయిలో కాంస్య పతకం

### - గవర్నర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**పెంబి,ఆగస్టు02,సూర్య మేజర్ న్యూస్ :**

నీతి అయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాకులలో కీలకంగా నిలిచిన నిర్మల్ జిల్లా పెంబి బ్లాక్‌కు కాంస్య



పతకం లభించింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషన్ బ్లాకులలో పెంబి బ్లాక్ నాల్గవ స్థానంలో నిలిచింది. ఆరోగ్య, పోషణ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర ఆరు సూచికలలో మెరుగైన పనితీరును ప్రదర్శించినందుకే ఈ పురస్కారం లభించిందని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, పెంబి బ్లాక్‌కు జాతీయస్థాయిలో నాల్గవ ర్యాంకు రావడం గర్వకారణం. ఇది సమిష్టి కృషికి నిదర్శనం. ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్‌గా మారిన పెంబి మనందరికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సంపూర్ణత అభియాన్ లో భాగంగా గర్భిణీ స్త్రీల నమోదు, డయాబెటిస్ స్క్రీనింగ్, సప్లిమెంటరీ పోషకాహారం అందజేతలో వందశాతం పనితీరు, భూ హెల్త్ కార్డుల జారీలో 70 శాతం, మహిళా సంఘాల రుణాల పంపిణీలో 94 శాతం పురోగతిని పెంబి బ్లాక్ సాధించిందని కలెక్టర్ వివరించారు.

---


అక్రమంగా ఇంటి నెంబర్, పట్టా పొంది

# మోసానికి పాల్పడిన వైనం

### - ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరుతున్న బాధితుడు పోచయ్య.

**బెల్లంపల్లి, ఆగస్టు 02, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి తిలక్ స్టేడియం ఎదురుగా గల తోట పోచన్న అనే వృద్ధుని ఆధీనంలోని ఇంటి స్థలాన్ని స్థానికంగా ఉండే వంగల చక్రపాణి అనే వ్యక్తి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని బాధితుడు ఆరోపించాడు. బాధితుడి వివరాల ప్రకారం గత 60 సంవత్సరాలుగా తాను సి 21 క్వార్టర్ లో నివసిస్తున్నానని, ఉద్యోగరీత్యా సింగరేణి ఉద్యోగం పదవి విరమణ పొందిన అనంతరం పక్కన ఉన్న కొద్ది స్థలంలో ఫెన్సింగ్ వేసుకొని చెట్లు పెంచుకుంటు జీవిస్తున్నామని తెలిపారు. అయితే తన క్వార్టర్ వెనకాల డోర్ వద్ద నిలబడి చక్రపాణి మున్సిపాలిటీ నుండి అక్రమంగా ఇంటి నెబరు పొందాడు. ఆ తర్వాత 76 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకున్నాడని తెలియడంతో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా వెంటనే విచారణ జరిపిన అధికారులు ఆ ఇంటి నెంబర్ ను తొలగించారు. అదేవిధంగా 76 జీవో ప్రకారం పొందిన అక్రమ పట్టా



విషయమై జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వ అధికారులకు తెలియజేయగా ఆ సమయంలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ ఉండగా అధికారులు వారి పనుల్లో వారు నిమగ్నమైపోయారని తెలిపారు. అయితే అక్రమంగా తన ఇంటి వెనుక నిలబడి తప్పుడు ఇంటి నెంబర్ పొంది పట్టా తీసుకొని మోసానికి పాల్పడ్డాడని అన్నారు.ఈ విషయమై సంబంధిత పోలీస్ రెవెన్యూ మున్సిపల్ అధికారులు పారదర్శకంగా విచారణ జరిపి వృద్ధులమైన మాకు న్యాయం చేయాలని కోరారు.తన ఆధీనంలో ఉన్న భూమికి పట్టా పొందెందుకై ప్రభుత్వ హయాంలో ప్రభుత్వానికి రుసుము కూడా చెల్లించినట్లు తెలిపారు.ప్రభుత్వం మారడంతో తనకు వచ్చే పట్టా ఆగిపోవడంతో తనకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

---

సంపూర్ణత అభియాన్‌లో

# కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అత్యుత్తమం

**ఆసిఫాబాద్ ప్రతినిది**

**ఆగస్టు02,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహణలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అత్యుత్తమంగా నిలిచింది. శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గల దర్బార్ మందిరంలో సంపూర్ణత అభియాన్‌లో అత్యుత్తమ సేవలు అందించిన కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పురస్కారం పొందారు.



---

గవర్నర్‌చేతులమీదుగాఅవార్డు అందుకున్న

# జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్**

నీతి అయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాక్ నార్నూర్ లో శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ను జిల్లా కలెక్టర్ అందుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ , తదితరులు పాల్గొన్నారు.నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషన్ బ్లాకులలో నార్నూర్ మొదటి స్థానంలో నిలిచి ఏకైక స్వర్ణ పథకాన్ని గెలిచింది .ఆరోగ్య, పోషణ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర ఆరు సూచికలలో మెరుగైన పనితీరును ప్రదర్శించినందుకే ఈ పురస్కారం లభించింది.



# విద్య, వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు- రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద

మొదటి పేజీ తరువాయి...

4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 50 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరివడా సన్నబియ్యం ను అనితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9



వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల వసతి గృహం, పలు పాఠశాలలలో భోజనశాల, వంట శాల ఏర్పాటు కొరకు అందిన ప్రతిపాదనలు పరిశీలించి త్వరలోనే అనుమతించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని. తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3 వేల 500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ అదర్భ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా రేపడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు, జిల్లాలోని ప్రభుత్వ ఆనుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాని ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచడంతో పాటు ఆసుపత్రులలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. రేషన్కార్డుల కొరకు అందిన 3 వేల 967. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన 3 వేల 220 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని తెలిపారు.అనంతరం అర్హత గల లబ్దిదారులకు రేషన్ కార్డులు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.

---

### బాలికల భద్రత విద్య వల్ల జీవిత విజయం

## అనే అంశంపై అవగాహన

**చింతలమానేపల్లి, ఆగస్టు 2, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ,ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్‌ల ఆదేశాల మేరకు, షీ టీం ఆధ్వర్యంలో " బాలికల భద్రత



– విద్య వల్ల జీవిత విజయం " అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం చింతల మానేపల్లి మండలం లోని బాబాపూర్ గవర్నమెంట్ హై స్కూల్ లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కౌటాల సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి నడవడికను కలిగి ఉండాలని, క్రమశిక్షణతో మెలగాలని, శ్రద్ధాసక్తులతో విద్యను అభ్యసించాలని అన్నారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని, పేర్కొన్నారు. బాలికలకు ఇతర కారణాల వల్ల ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పాఠశాల ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలమానేపల్లి ఎస్సై ఇస్లావత్ నరేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం , షీ టీం సిబ్బంది స్వప్న, రజిని, దినేష్ లు పాల్గొన్నారు.



---

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి,ఆగస్టు02,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, అసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల తహశిల్దార్ సతీష్కుమార్తో కలిసి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలను సందర్శించి వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు



కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ



వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి వరనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం మండల తహాశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ రకాల ధృవపత్రాల మంజూరు. కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


---

# వ్యాధుల పట్ల

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఆగస్టు 2 సూర్య మేజర్ న్యూస్ సిరికొండ**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ గంగాధర్ అన్నారు. శనివారం మండల లోని కోసు పటేల్ గూడ గ్రామంలో నర్సాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చు అన్నారు. వర్షా కాలంలో వాతావరణం లో చోటుచేసుకున్న మార్పులు ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్ వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందిమహేష్, గ్రామ పటేల్ కుమరం రావుజి,కుమరం యాదవ్ రావ్,దేవరి కుమరం జంగుబాపు, మహాజన్ కోరెంగ వాగు, కార్భరి కుమరం కోసేరావ్, లక్ష్మణ్, కేశవ్ రావ్, లింబరావ్,పెందుర్ చందు,జంగు,మారుతి, శివకుమార్,రమేష్, సూర్యబాన్, తదితరులు పాల్గొన్నారు.



---

## బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**వాంకిడి ఆగస్టు 2,సూర్య మేజర్ న్యూస్ :** బ్యాంకుల ద్వారా అందిస్తున్న సేవలను ఖాతాదారులు సద్వానియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ జోషి అన్నారు. శనివారం మండలంలోని సవాతి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బ్యాంకుల్లో ఖాతాలు కలిగి ఉండాలని అన్నారు. ఖాతా కలిగి ఉన్న వారు అకౌంట్ ఇనాపరేటివ్ కాకుండా నిత్యం లావాదేవీలు జరపాలని సూచించారు. బ్యాంకుల ద్వారా అతి తక్కువ ప్రీమియంతో భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం కోసం రూ.20 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం కోసం రూ.436 ప్రీమియం ఉంటుందని తెలిపారు. ఈ భీమా పథకాల ద్వారా రూ.2 లక్షల లబ్ది చేకూరుతుందని, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనేక మంది ఖాతాదారుల బ్యాంకు ఖాతాలు యాక్టీవ్గా లేని కారణంగా ప్రభుత్వ పథకాల ద్వారా అందే నగదు సకాలంలో అందకుండా పోతున్నాయని, ఖాతాలు యాక్టీవ్గా ఉండేలా లావాదేవీలు జరుపుతుండాలని సూచించారు. టెక్నాలజీ పెరుగుతున్న క్రమేన సైబర్ నేరాలు సైతం అదే స్థాయిలో పేరుగుతున్నాయనిఆపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి అడిగితే చెప్పకూడదని, బెదిరింపులకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ మేనేజర్ నందకిషోర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల శ్రేయస్సుకోసం ఉచిత దర్జీ శిక్షణ ఆగస్టు 13 నుంచి ప్రారంభం

**కాగజ్‌నగర్ టౌన్ ఆగస్టు 02 సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ సియస్ఆర్ కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం ఉచిత 45 రోజుల దర్జీ శిక్షణ శిబిరం ఆగస్టు 13 నుంచి కాగజ్‌నగర్‌లోని సింగానియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ప్రారంభం కానుంది. కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తారు. ఆసక్తి ఉన్న మహిళలు పోస్టర్‌లోని




క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నమోదు చేసుకోవచ్చు. వివరాలకు 9866257509, 8374727709 నంబర్లను సంప్రదించండి. ఈ కార్యక్రమాన్ని స్పర్శ్ సోషల్ ఫౌండేషన్ నిర్వహించగా, జె.కె. పేపర్ లిమిటెడ్ మద్దతు ఇస్తోంది.

## జనహిత పాదయాత్రను విజయవంతం చేయండి

**–కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్**

**నేడిగొండ ఆగస్టు 02 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ మండలం నుండి ప్రారంభమయ్యే జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడ గజేంద్ర కోరారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాజకీయ వ్యవహారాల ఇన్చార్జ్ ఏఐసీసీ కార్యదర్శి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర ఆదివారం రోజున ఖానాపూర్



నియోజకవర్గం ప్రారంభవుతుందని ఈ జనహిత పాదయాత్రను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద మొత్తంలో ఒక పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ కోరారు.

## జైపూర్ మండల కేంద్రంలో చర్మవ్యాధులతో వీధి కుక్కలు

**జైపూర్ ఆగస్టు 02 సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండల కేంద్రంలో జనసంచారం అధికంగా ఉండే రహదారిపై ఒక కుక్క తీవ్రమైన చర్మవ్యాధితో వణికిపోతోంది. శరీరం మొత్తం గాయాలతో,



వెంట్రుకలు ఊడిపోయిన పరిస్థితిలో భయానకంగా కనిపిస్తోంది. దీంతో రహదారి పై వెళ్లే వారిలో భయాందోళనలు నెలకొన్నాయి. స్థానికులు ఈ పరిస్థితిని రోజూ చూస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం. పశుసంగ వైద్యశాఖ అధికారులు, గ్రామపంచాయతీ తక్షణమే స్పందించి ఈ జంతువుకు వైద్యం అందించి, ఇలాంటి దృశ్యాలు మళ్లీ కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇసుక సరఫరా లేక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అంతరాయం

**కాగజ్నగర్, ఆగస్టు 02, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిరిపూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణంలో గత 15 రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల వల్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఆగిపోయాయి. వర్షం తగ్గి తిరిగి పనులు ప్రారంభిద్దామంటే ఇసుక రవాణాలో అధికారులు ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్పి అక్రమంగా ఇసుకను అమ్ముకుంటున్నారని నిఘా పెంచారు. దీంతో ఇసుక రవాణా సమస్యగా మారి పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. పేదవారు ప్రభుత్వం ఇచ్చే రాయితీతో ఇందిరమ్మ ఇల్లు కట్టుకుందామని పాత ఇళ్ళను ఇప్పుకుని అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇసుక సమస్యకు సత్వర పరిష్కారం చేసి పనులు ప్రారంభం అయ్యేవిధంగా అధికారులు చొరవ తీసుకొగలరనీ లబ్ధిదారులు కోరుతున్నారు. ఈ పేద ప్రజలు ఉన్న ఇళ్లను ఇప్పుకొని బయట మూడు, నాలుగు వేల అద్దె చెల్లిస్తూ కిరాయికి ఉంటూ నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా వీళ్ళ బాధలను అర్థం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాధకతను సాధించడానికి ప్రణాళికలు వేసుకోవాలి

**-జనరల్ మేనేజర్ శ్రీనివాస్**

**శ్రీరాంపూర్, ఆగష్టు 02, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏరియా అధికారులతో శనివారం జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, గత నెల సాధించిన ఉత్పత్తి, ఉత్పధకతను సాధించిన లక్ష్యాలను సమీక్షించి, ఆగస్టు నెలలో కంపెనీ నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి కృషి చేయాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పధకతను సాధించడానికి తగిన ప్రణాళికలు వేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. గనులలో యంత్రాల వినియోగం 100% ఉండడానికి ప్రయత్నించాలని ఉపరితల గనులలో ఓబి కాంట్రాక్ట్ కంపెనీ వారు నిర్దేశిత



రోజువారి లక్ష్యాన్ని సాధించాలని దానికి అనుగుణంగా ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు కె రాజేందర్, శ్రీధర్, రవి కుమార్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ వెంకటేశ్వర రెడ్డి, డీసీఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్, డీజీఎం ఐ ఈ డి రాజన్న, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, డీజీఎం ఏరియా స్టోర్స్ మల్లయ్య, ఏరియా రక్షణ అధికారి విజయ్ కుమార్, సర్వే అధికారి నర్సింగరావు, పర్చేస్ అధికారి చంద్రశేఖర్, ఎస్ ఈ సి హెచ్ పి చంద్రలింగం, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, సెక్యూరిటీ విభాగాధిపతి జక్కా రెడ్డి, డాక్టర్ మురళీధర్, ప్రాజెక్టు ఇంజనీర్లు గ్రూప్ ఇంజనీర్లు వివిధ గనుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనకి చేసిన తహసీల్దార్ ప్రమోద్

**కౌటాల 02 ఆగస్టు సూర్య మేజర్ న్యూస్**

నదీమబాద్ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల, నదీమబాద్ అంగన్‌వాడీ సెంటర్ను శనివారం తనిఖీ చేసారు. పిల్లలహాజరు, మధ్యాహ్నభోజన మెను,



మంచినీటి వసతి, మరుగు దొడ్ల పరిశుభ్రత గురించి పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేసారు. అంగన్‌వాడీ కేంద్రం లోని పిల్లల హాజరు పట్టిక, వారికి పోషకాహారం పంపిణి గురించి వాకబు చేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించడమే షి టీం కర్తవ్యం

**-ఎస్ ఐ ఉషారాణి**

**మంచిర్యాల టౌన్,ఆగష్టు 2,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణం లోని గర్మిళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని,విద్యార్థులకు షీ టీం సభ్యులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం జిల్లా ఎస్ ఐ ఉషారాణి మాట్లాడుతూ ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షి టీం కర్తవ్యం అన్నారు.మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు



చేయాలని కోరారు. సైబర్ నేరాల గురించి,గుడ్ టచ్ బ్యాడ్,టచ్ గురించి తెలిపారు.వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు.ఆకతాయిల నుండి వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు.అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు శ్రవణ్, జ్యోతి, శ్రీలత, పాఠశాల హెడ్ మాస్టర్ కమలాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాస్మ ఆధ్వర్యంలో నూతన ఎంఈఓ కు ఘన సన్మానం

**సారంగాపూర్,ఆగష్టు 3,సూర్య మేజర్ న్యూస్**

మండల విద్యాధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బైరి మహేందర్ ను మండల ప్రైవేట్ స్కూల్ యాజమాన్య సంఘం ట్రాస్మ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, రమేష్, నవీన్, పోశెట్టి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ సమస్యలకు కారణం కాకూడదు

**-తపస్ జిల్లా ఇంచార్జ్ గోనెల శశిరాజ్**

**కుంటాల,ఆగస్ట్ 02,సూర్య మేజర్ న్యూస్**

విద్యాశాఖలో ఇటీవల చేపట్టిన సర్దుబాటు ప్రక్రియలో విద్యాశాఖ అధికారులు ఒత్తిళ్లకు తలొగ్గి కొంతమంది సంఘాల నాయకుల జోక్యం కారణంగా హడావుడిగా సర్దుబాటు ప్రక్రియను చేపట్టడం జిల్లాలోని ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుందని తపస్ జిల్లా ఇంచార్జ్ గోనెల శశిరాజ్ అన్నారు.విద్యార్థుల సంఖ్య పెరిగి ఇప్పుడిప్పుడే మెరుగుపడుతున్న పాఠశాలలు ప్రమాణాలు లేని సర్దుబాటు లో తీవ్రంగా



నష్టపోయే అవకాశం ఉందని, కొన్ని పాఠశాలలు తమ అనుకూలత కోసం తప్పుడు సంఖ్యను సదరు అధికారులకు సమర్పించి తప్పుదోవ పట్టించారని దీనివల్ల విద్యార్థుల సంఖ్య కి అనుగుణంగా ఉన్న ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలు నష్టపోయి విద్యా వ్యవస్థ తిరోగమనం పొందే అవకాశం ఉందని తెలిపారు.కావున జిల్లా అధికారులు సరైన విచారణ చేపట్టి ఈ సమస్యను పరిష్కరించి విద్యావ్యవస్థపై నమ్మకాన్ని కలిగించే విధంగా కృషి చేయాలని కుంటాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తపస్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నవీన్ కుమార్, సుదర్శన్, జిల్లా గౌరవ అధ్యక్షులు జి రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు చంద్రప్రకాష్ జైస్వాల్,నవీన్ గౌడ్ లు పాల్గొన్నారు.

## అమ్మ పాలు ఔషధం... ఏఎన్ఎం పార్వతి

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 2 సూర్య మేజర్ న్యూస్**

అమ్మ పాలు అమృతం అని, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని ఏఎన్ఎం పార్వతి తెలిపారు. ఖానాపూర్ పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో గల అంగన్వాడి కేంద్రంలో శనివారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడారు. తల్లిపాల గురించి వారం రోజులు పాటు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపినారు.శిశువు పుట్టిన తర్వాత గంటలోపు తల్లి ఇచ్చే పాలను ముర్రుపాలు అంటారని, ఈ పాలలో పోషకాలు మెండుగా ఉంటాయని, ఈ పాలు శిశు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, సహజ రోగ నిరోధక శక్తిని కలిగిస్తాయని అన్నారు. శిశువులు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలే త్రాగించాలని, పోత పాలతో పలు అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు శిశువుకు పాలిచ్చేలా తల్లులలో అవగాహన కల్పించడమే తల్లిపాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పార్వతి తో పాటు ఏఎన్ఎం లావణ్య, ఏ డబ్ల్యూ టి పుష్పలత, అంగన్వాడి టీచర్ శోభారాణి, ఆశ వర్కర్లు త్రివేణి, సునీత, ఏ డబ్ల్యు హెచ్ గంగమ్మ ఉన్నారు.



# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ అభినందనీయం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**
జూలై 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు హైదరాబాద్ లోని షేక్ పేటలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ రాజేష్ లతో కలిసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ఖేలో ఇండియా బాక్సింగ్ క్రీడాకారులు బి. అనురాగ్ –బంగారు పతకం, ఎం. అశ్వద్ – వెండి పతకం, బి. రుత్విక్ కుమార్, జి. శ్రీనాథ్ లు కాంస్య పతకాలు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ లోని నోయిడా లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన బి. అనురాగ్, రాష్ట్ర టీమ్ కోచ్ గా ఎంపికైన ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ సిహెచ్.రాజేష్ లు జాతీయస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.



# డిఎంహెచ్ఓ పర్యటన

**కాసిపేట, ఆగస్టు 2, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు శనివారం సందర్శించారు. పిహెచ్సి లో అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ, శుభ్రత, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత సీజన్లో వ్యాపించే డెంగ్యూ జ్వరం, వైరల్ ఫీవర్, మలేరియా వంటి వ్యాధుల నివారణ చర్యలను సక్రమంగా అమలు చేయాలని సూచనలు చేశారు. అనంతరం మండలంలోని మామిడి గ్రామాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న రాపిడ్ ఫీవర్ సర్వేను, యాంటీ లార్వల్ ఆపరేషన్లు, ఇంటి వద్ద నీటి నిల్వలో లార్వాల పరిశీలన, శుభ్రత చర్యలు, స్ప్రేయింగ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. గ్రామస్తులకు వైద్య సేవలు అందించేందుకు నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును సందర్శించారు. అనంతరం డిఎంహెచ్ఓ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుధాకర్ నాయక్,డి ఈ ఎం ఓ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, హెచ్ ఈ ఓ చంద్రశేఖర్, హెచ్ ఏ నారాయణ, మండల మెడికల్ ఆఫీసర్ శ్రీదివ్య తదితరులు పాల్గొన్నారు.



# పిఎం కిసాన్ పథకం నిధులు విడుదల

**కాసిపేట,ఆగస్టు 2, సూర్య మేజర్ న్యూస్**

పిఎం కిసాన్ 20 వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో విడుదల చేసే కార్యక్రమాన్ని కాసిపేట మండలంలోని ముత్యంపల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల వ్యవసాయ అధికారి తో పాటు రైతులు వీక్షించారు. పీఎం కిషన్ పథకం యొక్క 20వ విడత నిధులు రైతుల ఖాతాలలో జమకానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్,విస్తరణ అధికారులు శ్రీధర్,ప్రతిభ, రైతులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల పెంపు ఆలోచనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

## - మద్యం దుకాణాల పెంపుతో గ్రామాల్లో పెరుగనున్న అరాచకాలు.- అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మి డిమాండ్.

**బెల్లంపల్లి, ఆగస్టు 02, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి పట్టణంలోని ఏంసిపిఐయు పార్టీ కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మి మాట్లాడుతూ ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న అనే నిర్ణయాలతో గ్రామాల్లో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనందని ఒకవైపు మద్యం ఉచ్చులో పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుంటే వారి భవిష్యత్తును మరింత అంధకారంగా చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్నటువంటి మద్యం దుకాణాల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ తీసుకొచ్చిన మద్యం దుకాణాలను మొత్తం ఎత్తివేస్తామని బూటకపు హామీలు ఇచ్చి నేడు వాటిని విస్మరిస్తూ రెండు వేల మద్యం షాపులు, 500 బార్లకు కొత్త అనుమతులు ఇవ్వడానికి సిద్ధపడడం అనేది చాలా సిగ్గుచేటు. గ్రామాల్లో మద్యం షాపులు పెట్టడం మూలంగా కుటుంబాల్లో కలహాలు మొదలై బంధాలు విచ్ఛిన్నమవుతాయని, ముఖ్యంగా మహిళల పైన దాడులు హింస పెరిగే అవకాశం ఉందని, విద్యార్థులు, యువత ఆరోగ్యాలు నాశనం అవుతాయని, వారి ఉజ్వల భవిష్యత్తు విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సింది పోయి, తాగుబోతులుగా చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందని, మద్యం దుకాణాలు వద్ద ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మహిళలకు భద్రత కల్పించాలని మా ఊర్లలో మద్యమనే మాయా లోకంలోకి లాగొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మద్యం పాలసీ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున మహిళలను సేకరించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధమవుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# జనహిత పాదయాత్రను విజయవంతం చేయండి

## - బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**మావల ఆగస్టు 2,సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాజకీయ వ్యవహారాల ఇన్చార్జ్ ,ఏఐసీసీ కార్యదర్శి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్రను ఆగష్టు 03 న మధ్యాహ్నం 3.30 గంటలకు ఖానాపూర్ నియోజకవర్గం, ఖానాపూర్ మండలంలోని బాదన్ కుర్తి నుండి ప్రారంభం అవుతుందని ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ , కిసాన్ కాంగ్రెస్ , , ఎన్ఎస్ యూ ఐ, బ్లాక్ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయగలరని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచ్ శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# కురుమలను ఇబ్బంది పెట్టకండి ఎఫ్ఆర్ఓ ను ఆదేశించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, ఆగస్టు 02, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కురుమలు వర్షాకాలం సమయంలో గొర్ల తొ దూర ప్రాంతాలకు వలస వెళ్లతున్నారు. పంట పొలాలు సేను లు ఉండే సమయం కాబట్టి గొర్ల ని మేపడానికి స్థలాలు లేక మేతకు అడవికి వెళుతున్నారు. అలాంటి సమయంలో ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని గొర్ల కాపరులు కురుమ సంఘం నాయకులతో వాపోయారు. జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం, జిల్లా కార్య దర్శి చిర్రం రమేష్ లు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే స్థానిక ఎఫ్ ఆర్వోతో మాట్లాడి కురుమల పరిస్థితిని అర్థం చేసుకొని వారికి సహకరించవలసిందిగా ఆదేశించారు.

# విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి. డివిఎంసి శశికాంత్

**తలమడుగు ఆగస్టు 2 సూర్య మేజర్ న్యూస్:**

ప్రతి విద్యార్థి రాజ్యాంగంలోని హక్కుల గురించి తెలుసుకోవాలని డివిఎంసి సభ్యులు ఐండ్ల శశికాంత్ అన్నారు. తలమడుగు మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన ఝరి పున్నగూడ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను శనివారం డివిఎంసి సభ్యులు ఐండ్ల శశికాంత్ సందర్శించడం జరిగింది. వారు మాట్లాడుతూ పిల్లలకు మంచి విద్యతోపాటు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నానని అన్నారు. క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలని శరీరక దృఢత్వం పెంచేలా పిటి ఉపాధ్యాయుడు విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. చట్టాల గురించి ప్రాథమిక హక్కులు, పౌర హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ కోరంగి రాము, ప్రధానోపాధ్యాయుడు సరస్వతి, నాయకులు క్రాంతి కుమార్, పొచ్చన్న లు ఉన్నారు.

# పాడి రైతులు వెటర్నరీ వైద్యుల సేవలను వినియోగించుకోవాలి

**కడెం,ఆగస్టు2, సూర్య మేజర్ న్యూస్ :**

పశువుల ఆరోగ్యం పట్ల ఏటువంటి సమస్యలున్న వెటర్నరీ వైద్యుల సేవలను వినియోగించుకోవాలని నిర్మల్ జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ రాజేశ్వర్ సూచించారు. శనివారం కడెం మండలం ధర్మాజీపేట్ గ్రామంలో గత 2 రోజుల క్రితం క్రిమిసంహారక మందు చల్లిన గడ్డిని తిని అస్వస్థతకు గురై ఇప్పటివరకు 6 గేదెలు మృతి చెందగా గ్రామంలో ఉన్న మిగతా అన్ని గేదెలకు పశు వైద్యాధికారులు గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా టీకాలు వేసి మందులను అందజేశారు. అలాగే పలు పశువుల రక్త నమూనాలు సేకరించి ఆదిలాబాద్, హైదరాబాద్ ల్యాబులకు పరీక్షల నిమిత్తం పంపించడం జరుగుతుందని జిల్లా పశువైద్యాధికారి రాజేశ్వర్ తెలిపారు. పశు ఆరోగ్యం పట్ల ఎటువంటి సందేహాలున్న వెంటనే మండల పశువైద్య సిబ్బందిని సాంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిడిఎల్ సతీష్, పశు వైద్యాధికారులు మహేష్,సౌందర్య సిబ్బంది రాజేశ్వర్, నారాయణ, గోపాల్, మదన్, రమేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు సరిగా లేక నిలిచిన గూడెం అహిరి బస్సులు

**చింతలమానేపల్లి, ఆగస్టు 2, సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని గూడెం వైపు వెళ్లాల్సిన బస్సులు రోడ్డు బాగోలేక ఆర్టీసీ అధికారులు నిలిపివేసినట్లు ఈ బస్సులు కార్జవెల్లి గ్రామం వరకు సర్వీస్ లు అందిస్తారని ఆర్టీసీ సిబ్బంది శ్రీకాంత్ తెలిపారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడ్డదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా పాలకులు నిర్లక్ష్యం వల్లనే ఆర్టీసీ సేవలు కూడా నిలిపివేస్తున్నారని పాలకుల , అధికారుల పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు ,పాలకులు స్పందించి రోడ్డును మరమత్తు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా కోటి పార్థివ లింగార్చన మహోత్సవం

**జన్నారం, ఆగస్ట్ 02, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్వీనర్ దేవరశెట్టి రజిత మహిళా బృందం సహకారంతో శనివారం కోటి పార్థివ లింగార్చన మహోత్సవం స్థానిక ఆర్యవైశ్య భవనం లో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ముందుగా దీపారాధన, కలశ స్థాపన, గణపతి, గౌరీ పూజ, నవగ్రహ ఆరాధన అలాగే భక్తులు పుట్టమన్ను చేత 108 పార్టీల లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం, పుష్పార్చన, బస్మార్చనా, బిల్వర్చన, ధూప దీప నైవేద్యాలతో పూజలు చేశారు. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి అలాగే బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికా నాత శర్మ పూజా కార్యక్రమంలు చేయించారు. ఈ సందర్భంగా బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగాన కోటి పార్టీవ లింగస్థాపము నిర్మించామని, అందులో కోటి శివలింగాలను స్థాపన చేయదల్చామన్నారు. సుమారు 80 ఆర్యవైశ్య కుటుంబాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బాసర సరస్వతి స్థూప పార్తివ లింగ స్థూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగం మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు శివశ్రీ నిర్మల అంబికా నాదశర్మ ను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు జక్కు భూమేష్, గోపాలకృష్ణ, దేవరశెట్టి వాసు, మల్యాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండుకూర్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

**కడెం,ఆగస్టు 2, సూర్య మేజర్ న్యూస్ :** ప్రజా పాలనలో భాగంగా కడం మండలంలో కొండుకూర్ గ్రామం లో అర్హులైన లబ్ధిదారులకి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సెక్రెటరీ అరుణ జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి లు కలిసి రేషన్ కార్డు లు అందించారు. ఈ సందర్బంగా జిల్లా కాంగ్రెస్ నేత సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలన లో 10 సంవత్సరాలనుండి రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు అని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆరు గ్యారంటీ లతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న నిజమైన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు చట్టాల పట్ల అవగాహనా కల్గి ఉండాలి

**కెరమెరి , సూర్య మేజర్ న్యూస్,** జిల్లా ఎస్ పి కాంతి లాల్ పాటిల్ ఏ ఎస్ పి చిత్త నిరంజన్ ఆదేశాల మేరకు మండలంలోని మోడీ కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు చట్టాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని షీ ఇంచార్జ్ సునీత అన్నారు మండలంలోని మోడీ కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం షి టీం ఆధ్వర్యంలోఈ సందర్భంగా షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ సునీత మాట్లాడుతూ.విద్యార్థినులకు భద్రతా చట్టాలు, ఆపద సమయంలో ఎలా స్పందించాలి, డయల్ 100, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఈవ్ టీసింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురి అయినట్లయితే వెంటనే ఆసిఫాబాద్ షీ టీం నెంబర్ 8712670564, కాగజనగర్ షీ టీమ్ 8712670565 నెంబర్స్ కి సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని జి. ప్రవీణ మరియు ఉపాధ్యాయులు , షీ టీం సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
ఆదివారం 03 ఆగష్టు 2025

## చారిగాం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి
# విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

### ఆగస్టు 4న వైభవంగా జరగనున్న శ్రీ ఆంజనేయ స్వామి ప్రతిష్ఠాపన

**కాగజ్ నగర్ 2 ఆగస్టు సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్ మండలం చారిగాం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆగస్టు 4, సోమవారం ఉదయం 4:15 గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడనుంది. ఈ పవిత్ర వేడుకలో సిర్పూర్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి కన్వీనర్ శ్రీ లెండుగురే శ్యామ్ రావ్ గారు ప్రత్యేక ఆహ్వానితులుగా




హాజరవుతారని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి దర్శనం చేసుకుని ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందాలని, మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## గుడిహత్నూర్ మండల రాజ్ గోండ్ సేవాసమితి ఎన్నిక

**నేరడిగొండ ఆగస్టు 2 సూర్య మేజర్ న్యూస్**

గుడిహత్నూర్ మండలం లోని మార్కాపూర్ రాయి సెంటర్లో రాజ్ గోండ్ సేవా సమితి మండల కమిటీ ని జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కోవా జాలిం, ప్రధాన




కార్యదర్శిగా తుడుసం సుంగన్న, గౌరవ అధ్యక్షులుగా కోవా భగవంత్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పందరం శంకర్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలను పరిష్కారం చేసుకోవడానికి రాజ్ గోండ్ సేవా సమితి ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. రాజ్ గోండ్ సేవా సమితి సభ్యులు సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాయి సెంటర్ సర్మడి పెందూర్ జయరాం, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పటేల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్
# స్కూల్ సాధన కోసం ఖానాపూర్ బంద్

### - స్వచ్ఛందంగా బందు పాటించి
### మద్దతు తెలిపిన వ్యాపారస్తులు, ప్రైవేట్ విద్యా సంస్థలు
### - ప్రభుత్వ బడుల బంద్ ను భగ్నం చేసిన పోలీసులు
### - జేపీసీ నాయకుల అరెస్టు... పోలీస్ స్టేషన్ కు తరలింపు

**ఖానాపూర్ ఆగస్టు 02 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణం లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ సాధన కోసం ఏర్పాటుచేసిన జేఏసి పిలుపు మేరకు శనివారం రోజు ఖానాపూర్ పట్టణంలో బంద్ సంపూర్ణంగా కొనసాగింది. వ్యాపారస్తులు,




ప్రైవేట్ విద్యాసంస్థలు బందు ను పాటించి వారి సంపూర్ణ మద్దతును తెలిపినారు. జెడ్ పి ఎస్ ఎస్ బాలికల పాఠశాలను బందు చేయడానికి ప్రయత్నించిన జేఏసీ నాయకుల ప్రయత్నం పోలీసులు భగ్నం చేసి, అక్కడి నుండి వెళ్లగొట్టినారు. అక్కడి నుండి వచ్చిన జేఏసీ నాయకులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బందు చేయడానికి ప్రయత్నించడంతో వారిని అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టు అయినవారిలో సాగి లక్ష్మణరావు, కాశవేణి ప్రణయ్, ఆకుల శ్రీనివాస్, ఎనగందుల నారాయణ, కొండాడీ గంగారావు, గౌరీకర్ రాజు, శనిగారపు శ్రావణ్,పుప్పాల గజేందర్, మునిగురి ప్రణీత్, భిక్కి మురళి తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

### తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి
### డా. వివేక్ వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 02, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా కెకె-5 గనిలో శుక్రవారం రెండవ బదిలీలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి కార్మికుడు రాచపల్లి శ్రావణ్ 20 డిప్ 32 ఆఫ్ లెవెల్ వద్ద సైడ్ వాల్ కూలిపోయిన ఘటనలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి శనివారం స్థానిక ఏరియా హాస్పిటల్ కు విచ్చేసి మృతదేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని ప్రత్యక్షంగా పరామర్శించారు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి కార్మికుడు మన సొంత కుటుంబ సభ్యుడే. వారి త్యాగం అసాధారణం. వారి రక్తం బూదిదిబ్బల్లోనే కాదు ఈ రాష్ట్ర



అభివృద్ధిలో కూడా కలిసి ఉంది అని అన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా ఆర్థిక, న్యాయ, ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యుల కోసం తక్షణ



పరిహారం, ఒకరు ఉద్యోగావకాశం, పనివేళ భద్రతా ప్రమాణాలపై విచారణ కోసం అధికారులను ఆదేశించారు. సింగరేణి కార్మికుల భద్రత పట్ల రాష్ట్ర ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సాంకేతిక, భద్రతా పరంగా తగిన సంస్కరణలు తీసుకురావాలని సింగరేణి కంపెనీ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంలో మంత్రి తో పాటు స్థానిక సింగరేణి యూనియన్ నాయకులు, అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

# ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య జన్మదిన వేడుకలు

**మందమర్రి, ఆగస్టు 2, సూర్య మేజర్ న్యూస్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య జన్మదిన వేడుకలను స్నేహితులు, ఈజిఎస్ సహోద్యోగుల నడుమ ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఈజిఎస్ సిబ్బంది సమక్షంలో ఎంపీడీవో కార్యాలయంలో కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో క్షేత్ర స్థాయిలో కీలక పాత్ర వహిస్తుంటారని, అలాంటి వారి పనికి



గుర్తింపుగా వారిని అభినందించడానికి ఇలాంటి కార్యక్రమాన్ని సహకార సిబ్బంది ఐక్యంగా తమ తోటి ఉద్యోగికి జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉపాధి కల్పించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం లలిత కుమారి, ఈసీ మధు, టిఏలు రాజమల్లు, కుమార్, సిఓ సాగర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్, మాజీ సర్పంచ్ కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు గోదారి రాజేష్, నీలం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# డి ఈ ఓ గా దీపక్ తివారీ

**కాగజ్నగర్ ,ఆగస్టు 2, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా విద్యా శాఖ అధికారిగా దీపక్ తివారి



నియమించబడ్డారు. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు వె లువరించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న దీపక్ తివారికి పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ ఏ సి ) అప్పగించారు. గత కొంతకాలంగా జిల్లా విద్యాధికారి పోస్టు ఖాళీగా ఉంది.

# రూట్ మ్యాప్ ను పరిశీలించిన ఎమ్మెల్యే

**ఖానాపూర్ ఆగస్టు 2 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఏఐసిసి తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ 3వ తేదీ ఆదివారం రోజు పర్యటించనున్న సందర్భంగా చేసిన ఏర్పాట్లను, రూట్ మ్యాప్ ను ఎం ఎల్ ఏ వెడ్మా బొజ్జు పటేల్ పరిశీలించి పలు సూచనలు చేశారు.



# 8 మంది మట్కా రాయుళ్ల అరెస్ట్ కేసు

**కాగజ్నగర్ ,ఆగస్టు 2, సూర్య మేజర్ న్యూస్:**

శనివారం రోజున కాగజ్నగర్ పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ కి వచ్చిన నమ్మదగిన సమాచారం ఏమనగా కాగజ్నగర్ పట్టణంలోని మార్కెట్ ఏరియా నందు గల గాంధీ పార్క్ దగ్గర కొంతమంది వ్యక్తులు కలిసి నిషేధిత ఆఫ్ లైన్ మట్కా ఆటను ఆడుతున్నారని తెలియగా సదరు అధికారి ఆదేశాల మేరకు ఎస్సై సుధాకర్ మరియు సిబ్బందితో కలిసి అట్టి ఏరియాకు వెళ్లి చూడగా కొంతమంది వ్యక్తులు ఒకచోట కూర్చుని ఆఫ్ లైన్ మట్కా ఆటను ఆడుతుండగా అక్కడ 08 మంది వ్యక్తులు మరియు వారి వద్ద 5,240 రూపాయలను పట్టుకొని జప్తు చేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. 08 మంది వ్యక్తుల వివరములు తెలుసుకోగా ఎండి ఖాజా, కోట్రంగి శంకర్, గుర్లె పోచయ్య, బెండారే శివరాం, షేక్ ఖాలీలుద్దీన్, నగోశే రవి, సయ్యద్ కమ్రుద్దీన్ మరియు ఎనగంటి రంగస్వామి లు అని తెలిసింది. ఎవరైనా వ్యక్తులు ఆన్లైన్, ఆఫ్ లైన్ మట్కా, సట్కా, పేకాట మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినచో చట్టరీత్యా తగు చర్య తీసుకోబడును అని పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ తెలియచేయనైనది.



# పర్యావరణ పరిరక్షణకై వన మహోత్సవం

### -యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం
### -మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి

**మందమర్రి, ఆగస్టు 2, సూర్య మేజర్ న్యూస్**

పచ్చదనాన్ని పెంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవానికి శ్రీకారం చుట్టిందని కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. శనివారం మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంతంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్మిక, గనుల శాఖ మంత్రి చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి వివేక్ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణకు



కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మరింత విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యత సాధించాలనే సంకల్పంతో ముందడుగు వేయాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉంది అని, ప్రస్తుత కాలంలో వాతావరణ కాలుష్యం పెరిగిన నేపథ్యంలో మొక్కలు నాటడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని చాలా వరకు వాతావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చని అన్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం చాలా మంచి కార్యక్రమం అని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాయలింగు, కార్యక్రమ నిర్వాహకులు పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్, నియోజక వర్గ జనరల్ సెక్రటరీ నేరటి వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు మాయ తిరుపతి, మండల జనరల్ సెక్రటరీ రవి కిరణ్, శశిధర్, ఒజ్జ గణేష్, చోటు, రాజేష్, మహేష్, రహీం, సతీష్, కిరణ్, జావిద్, అర్జున్, సురేందర్, చింటూ, పార్థు, రాజు, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, గుడ్ల రమేష్, పైడిమల్ల నర్సింగ్, పుల్లూరు లక్ష్మణ్, ఆకారం రమేష్, ఎర్ర రాజు, సంగీ సంతోష్, ఇషాక్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సట్ల సంతోష్, మహిళ అధ్యక్షులు గడ్డం రజిని, బత్తుల సరిత, శ్రీలత, రాజేశ్వరి, లక్ష్మీ, సేవదళ్ జిల్లా అధ్యక్షుడు హఫీజ్, ఉదయ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.